క్లుప్తంగా

సన్మానం



సత్యనారాయణను సన్మానించిన యాదవులు

గన్నేరువరం: గన్నేరువరం, మైలారం గ్రామాలకు చెందిన యాదవ సంఘం సభ్యులు కరీంనగర్‌లో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణను గురువారం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సందవేని ప్రశాంత్, మైలారం గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి వెంకటమల్లు, ఉపాధ్యక్షుడు ఇట్టవేని నాగరాజు, నూకల తిరుపతి, నూకల మహేశ్, నూకల గంగరాజు, నూకల చింటూ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు పంపిణీ



స్కాలర్‌షిప్‌లు అందిస్తున్న డెయిరీ సభ్యులు

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు కరీంనగర్ డెయిరీ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ డెయిరీ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో అమలు చేసే సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ సుధాకర్, గ్రామశాఖ చైర్మన్ జాగిరి శ్రీనివాస్‌గౌడ్, సూపర్ వైజర్లు లక్ష్మీరాజం, దనుర్భాస్, రైతులు సొల్లు అనిల్, కొర్వి అనిల్, ఆంజనేయులు, బుచ్చయ్య పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తి



మాట్లాడుతున్న రాజమల్లయ్య

రామడుగు: రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలోని వెదిర గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య మాట్లాడుతూ...జోడో యాత్ర 145 రోజులు, 4,081 కిలోమీటర్ల కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కొనసాగిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మాణమెప్పుడో..?

- నడకపై ఆసక్తి కనబరుస్తున్న పట్టణ ప్రజలు
- సింథటిక్ ట్రాక్ నిర్మించాలని డిమాండ్
- రోడ్డుపై నడవలేక ఇబ్బంది



గుంతలమయంగా వాకింగ్ ట్రాక్

జమ్మికుంట: పట్టణ మున్సిపల్ పరిధి విస్తరిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో వాకింగ్ (నడక)పై ప్రతి ఒక్కరూ ఆసక్తి కనబరుస్తున్నారు. చిన్నారులు, పెద్దలు, వృద్ధులు అన్నివర్గాల ప్రజలు నడకకు ప్రాధాన్యమిస్తున్నా రు. ఆరోగ్యమైన జీవితానికి వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉపఎన్నికల్లో మంత్రులు, ఇన్‌చార్జిగా వచ్చిన ఎమ్మెల్యేలు హామీలు అ మలు చేయడం లేదు. జమ్మికుంట మున్సిపల్ ప ట్ట ణ జనాభాకు అనుగుణంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏ ర్పాటు చేయాలని వాకర్స్, ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ..

పట్టణంలో సుమారు 50నుంచి 60 వేల వరకు జనాభా ఉంటుంది. ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉదయం, సాయంత్రం నిత్యం వాకర్స్ వాకింగ్ చేస్తుంటారు. మారుతుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు శ్రద్ధ చూపుతున్నారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో సమయానికి భోజనం చేయకపోవడం, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో నడకపై ఆసక్తి కనబరుస్తుండగా కళాశాల గ్రౌండ్‌లో ట్రాక్ లేక రోడ్డుపైనే వాకింగ్ చేస్తున్నారు.

మినీ స్టేడియం మంజూరైతే మరింత సౌకర్యం

జమ్మికుంట కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ కళాశాల మైదానాన్ని మినీస్టేడియంగా చేయాలని, మంత్రి కేటీఆర్‌ను కోరడంతో సానుకూలంగా స్పందించారు. మినీస్టేడియం మంజూరైతే వాకింగ్‌కు సౌకర్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మించాలి



వాకింగ్ ట్రాక్ గుంతలుగా మారింది. వర్షాకాలంలో ఇబ్బందులు చాలా ఎదుర్కొంటున్నాం. ఎన్నికల్లో రాజకీయ నాయకులు హామీ ఇచ్చినా తర్వాత దాని గురించి పట్టించుకోవడం లేదు. సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయాలి.

– సుధాకర్, వాకర్, హౌజింగ్ బోర్డు కాలనీ, జమ్మికుంట

నిధులు మంజూరయ్యాయి



తాత్కాలికంగా వాకింగ్ ట్రాక్ మరమ్మతుల కోసం రూ.10 లక్షలు నిధులు మంజురయ్యా యి. మొరం పోసి ట్రాక్ ఇరువైపులా బ్రిక్‌తో ప్రత్యేకంగా వాకింగ్‌కు ఏ ర్పాటు చేస్తున్నాం. సింథటిక్ ట్రాక్‌నిర్మాణం చేస్తామని చెప్పాం. మినీస్టేడియం మంజూరైతే మరింత అభివృద్ధి జరుగుతుంది.

– దిడ్డి రాము, వార్డు కౌన్సిలర్, జమ్మికుంట

నడకతో ఆరోగ్యానికి మేలు



నడకతో ఆరోగ్యానికి ఎంతో మేలు. హైపర్ టెన్షన్, రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మానసిక ఒత్తిడిని దూరం చేసి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతి రోజూ కనీసం 30 నుండి 40 నిమిషాలైన నడకకు సమయం కేటాయించాలి.

– కన్నవేన తిరుపతి, జనరల్ ఫిజీషియన్, జమ్మికుంట

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై

మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన పోతరవేని రాజ్‌కుమార్ ఇటీవల సెల్‌ఫోన్ పోయిందని మానకొండూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాజ్‌కుమార్‌కు ఎస్సై శ్రీకాంత్ సెల్‌పోన్‌ను అప్పగించారు.

నియామకం



బోల్ల కొమురయ్య

మానకొండూర్: కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల, కళాకారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన బోల్ల కొమురయ్యను నియమిస్తూ సాంస్కృతిక సంస్థల, కళాకారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ శర్మ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కళారంగంలో చేస్తున్న కృషికి తనకు పదవి అప్పగించిన అధ్యక్షులకు కొమురయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కళారంగానికి, కళాకారులు రాణించేందుకు కృషి చేస్తానన్నారు. కొమురయ్యను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల చెంజర్ల, ఖాదర్‌గూడెం, పలు గ్రామాల కళాకారులు అభినందించారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

- సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని, మళ్లీ ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని బూరుగుపల్లిలో గురువారం గర్శకుర్తి గ్రామానికి చెందిన కురుమ, గౌడ కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం రూ. ఎనిమిది లక్షల ప్రొసీడింగ్ పత్రాలను సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తిర్మల్‌రావు, నవీన్ రావు, విజేయందర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

అనన్యతేజకు అండగా ఎమ్మెల్యే

తండ్రి రోడ్డు ప్రమాదంలో, తల్లి క్యాన్సర్‌తో మృతిచెందడంతో గర్శకుర్తి గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక అనన్యతేజ అనాథగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం రూ. 20 వేలు అందజేశారు. తనవంతుగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తానని, పైచదువులకు సహకారం, అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దూదేకులకు అవకాశం కల్పించాలి

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మైనార్టీ బంధు పథకంలో దూదేకుల కులస్తులను 50 శాతం లబ్ధిదారులుగా గుర్తించి నిరుపేద మైనారిటీలకు అవకాశం కల్పించాలని. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గురువారం క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సల్లావుద్దీన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ ఆసీఫ్ వినతిపత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు

మానకొండూర్: ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు దోనె అశోక్, నాగసముద్రాల సంతోష్, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, అప్పని తిరుపతి, కొయ్యడ శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్‌యాదవ్, కార్యదర్శి శ్రావన్, మేకల మల్లేశం, తాళ్లపల్లి కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

‘ప్రభుత్వ పథకాలు గులాబీ కార్యకర్తలకే’

సైదాపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం గులాబీ కార్యకర్తలకే అందుతోందని డీసీసీ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు చాడ కొండాల్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీపీఎల్ సర్వే ప్రకారం పేదవాడికి మాత్రమే సంక్షేమ పథకం వర్తింపజేసిందన్నారు. బంగారు తెలంగాణలో గులాబీ జెండా పట్టిన వ్యక్తులే పథకాలు పొందుతున్నారని, పేదలకు చెందాల్సిన ప్రజాధనం కార్యకర్తలకు దోచిపెడుతుందన్నారు. ఇప్పటికైనా దళితబంధు, బీసీ బంధు పథకాలు పేదలకు వర్తించేలా అధికారులు సర్వే నిర్వహించి అర్హులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



వినతిపత్రం అందజేస్తున్న మెప్మా సిబ్బంది

వీణవంక: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా అందించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాడ సాదవరెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, పాదిల్ల రమేశ్, మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి మెప్మా సిబ్బంది వినతి

హుజూరాబాద్: మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న 94 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందిని సర్వీస్‌తో కూడిన పర్మినెంట్ పోస్టులోకి తీసుకునేలా కృషి చేయాలని హుజూరాబాద్ మెప్మా సిబ్బంది ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. 2011 నుంచి కొత్తగా ఏర్పడిన వివిధ పురపాలక సంఘం కార్యాలయాల్లో మెప్మా విభాగంలో డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌గా, క్లస్టర్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేస్తున్నామని పర్మినెంట్ చేసేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 157 సర్వీస్‌తో కూడిన పోస్ట్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది రమాదేవి, స్వరూప, స్వామి, గుంటి మారుతి, సాయి ఉన్నారు.

బీసీ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

చిగురుమామిడి: రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ గీకురు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చిగురుమామిడిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 10న హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. చట్ట సభల్లో బీసీలకు దామాషా పద్ధతిలో దక్కాల్సిన వాటా దక్కడంలేదన్నారు. మండలం నుంచి రెండు వేల మందిని బీసీ సింహగర్జన సభకు తరలించనున్నామని చెప్పారు. జెడ్పీటీసీ గీకురు రవీందర్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో బీసీ సంఘం చిగురుమామిడి మండలశాఖ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్, నాయకులు ఎంఎస్ ఆనంద్, బుర్ర శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, తిరుపతి, శంకర్, సంపత్, భిక్షపతి, తోట సతీశ్, ప్రవీణ్, నాగరాజు, సంజీవు, బాబు, ప్రకాశ్, కిట్టు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



వైద్య విద్యార్థులకు సన్మానం

తిమ్మాపూర్: మండలానికి చెందిన బహుజన బిడ్డలు ఇటీవల ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులను సత్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంతడుపుల సంపత్, మండల అధ్యక్షుడు పారునంది జలపతి, వైద్య విద్యార్థులు కమేరా వినయ్, కొంగాల సాయి కిరణ్, ఖాత అభిలాశ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అంబేడ్కర్ చిత్రపటం బహూకరించారు. సామాన్య కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి మురళి, నియోజవర్గ అధ్యక్షుడుసంపత్, గౌరవ అధ్యక్షులు రవి, రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నందకిషోర్, తిరుపతి, రమేశ్, కార్యదర్శి తాటిపెల్లి సంపత్, సంయుక్త కార్యదర్శి అశోక్, కోశాధికారి సాగర్, కార్యవర్గ సభ్యులు మల్లేశ్, కనకయ్య, లక్ష్మణ్, సంఘం నాయకులు పర్శరాములు, సునీల్, సంపత్, సతీష్, శంకర్, నర్సయ్య, అజిత్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణ, గోపిక వేషధారణలు

హుజూరాబాద్: పట్టణంలోని శ్రీకృష్ణ మందిరంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు శ్రీధరాచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు, కందాల రామాచార్యులు స్వామివారికి అభిషేకం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి సేవలో భాగంగా విష్ణు సహస్రనామాలు తిరుప్పావై ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు విశేష అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

జమ్మికుంట: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లిష్ మీడియంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల సమితి కార్యదర్శి అకుల రాజేందర్, ప్రబంధకారిని కార్యదర్శి దాసరి రవీందర్, అధ్యక్షుడు శీలం శ్రీనివాస్, కేతిపల్లి మాధవరెడ్డి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు ఉప్పుల శ్రీనివాస్, ఉప్పుల సత్యం, తోట కిరణ్, హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు.

మండలంలోని వెలిచాల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని గట్టుబూత్కూర్ గ్రామ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శ్రీ కృష్ణా జన్మాష్టమి ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో సర్పంచ్ దుడ్డు రేణుక ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు దుడ్డు నాగరాజు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట పట్టణంలో శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో విద్యార్థులు



హుజూరాబాద్: విశేష అలంకరణలో స్వామివారు



గన్నేరువరం: మైలారంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



రామడుగు బ్రిలియంట్ స్కూల్‌లో



గంగాధర: విద్యానికేతన్ స్కూల్‌లో



రామడుగు: శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూజలు



వెలిచాల సరస్వతిస్కూల్‌లో ..